రాఘవాపూర్‌లో చిల్డ్రన్స్ పార్కు

- ప్రకృతివనంతో పాటు ఏర్పాటు
- సెలవుల్లో పిల్లల సందడి


చిల్డ్రన్స్ పార్కులో ఆడుకుంటున్న చిన్నారులు

టేకుమట్ల: గ్రామాల్లో ఆహ్లాదం కోసం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో ప్రస్తుతం కొన్ని పల్లె ప్రకృతి వనాలు వినియోగంలో ఉండగా, మరికొన్ని నిరాధారణకు గురవుతున్నాయి. గతంలో పట్టణాల్లోనే పార్కులు ఉండేవి కానీ పల్లె ప్రకృతి వనాలతో పల్లెల్లో సైతం పార్కులను ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం పార్కుల్లో సాయంత్రం వేళ సేద తీరుతున్నారు. కాగా, మండలంలో అన్ని గ్రామాలకు భిన్నంగా అప్పటి రాఘవాపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణిశోభామహిపాల్‌రెడ్డి పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలోనే చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేశారు. దాంతో పిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆట వస్తువులైన జారుడు బండా, ఉయ్యాల, అప్ డౌన్, స్ప్రింగ్ గుర్రాలు తదితర ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో సెలవుల్లో పిల్లలు కేరింతలతో సరదాగా ఎంజాయ్ చేస్తున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయితీల్లో ఎక్కడా లేక పోవడంతో మండలంలోని పలు గ్రామాల నుంచి పిల్లలను తీసుకుని వచ్చి తల్లిదండ్రులు రాఘవాపూర్ చిల్డ్రన్స్ పార్కులో సరదాగా గడుపుతున్నారు. పిల్లల ఆట విడిది కోసం వినూత్నంగా ఆలోచించి చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేసిన నందికొండ శోభామహిపాల్‌రెడ్డిలను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేశాం..



మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లె ప్రకృతివనాలు ఉన్నాయి. పల్లె ప్రకృతి వనంతో పాటు పిల్లలు ఆడుకునేందుకు ప్రత్యేకంగా చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయాలని అనుకుని గ్రామ పంచాయితీ నిధులతో పిల్లల కోసం పలు రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేశాం. ఒక పక్క పల్లె ప్రకృతి వనం, పక్కనే చిల్డ్రన్స్ పార్కు ఉండడంతో సాయంత్రం వేళలో, సెలవుల్లో పిల్లలు సరదాగా గడుపుతున్నారు. ఇతర గ్రామాల నుంచి కూడా తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకువచ్చి ఆడుకుంటున్నారు.

\- నందికొండ శోభా, రాఘవాపూర్, మాజీ సర్పంచ్

పార్కుకు తీసుకువెళ్తున్నా..



రాఘవాపూర్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కులో పిల్లలు చాలా సరదాగా ఆటలు ఆడుకుంటున్నారు. పార్క్‌లో అన్ని రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేయడంతో పిల్లలు చాలా సంతోషంగా గడుపున్నారు. మండలంలో కేవలం రాఘవాపూర్‌లోనే ఏర్పాటు చేయడంతో సెలవుల్లో పిల్లలతో చిల్డ్రన్స్ పార్కులో సరదాగా గడుపుతున్నాము. కొత్త ఆలోచించి పిల్లల కోసం చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయడం అభినందనీయం.

\- మేకల కుమార్, అంకుషాపూర్

‘ఉపాధి’పై సామాజిక తనిఖీ ప్రజావేదిక


మల్హర్: ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

మల్హర్: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 2023 సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి31 నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించారు.రూ.3,94,10505, మెటీరయల్ కాస్ట్ రూ. 3,33,76,563 ఖర్చు చేశారు. ఈ పనుల్లో జరిగిన అక్రమాలపై సిబ్బంది నుంచి రూ. 29,693 రికవరీకి డీఆర్డీఓ నరేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ మంజులదేవి, సీనియర్ క్వాలిటీ అధికారి దరంసింగ్, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, నాగారజు, నితిన్‌కుమార్, కిరణ్, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ ప్రజావేదిక

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నేడు(శుక్రవారం) ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హుస్సేన్, ఇన్‌చార్జ్ ఏపీఓ హలీం హరీశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు నిర్వహించే సభకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- ఎస్సై శ్రావణ్‌కుమార్


గెలుపొందిన క్రీడాకారులతో ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణంలో మూడు రోజులుగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని చిట్యాల ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు మండలాల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎస్సై శ్రావణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో క్రీడల్లో రాణించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. వాలీబాల్, కబడ్డీ బాలికల విభాగంలో చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, వాలీబాల్ బాలురలో మొగుళ్లపల్లి ఎంపీజే, కళాశాల స్థాయిలో కబడ్డీ బాలికలలో కోర్కిశాల ఆదర్శ పాఠశాల టీంలు గెలపొందాయి. గెలుపొందిన క్రీడకారులకు ఎస్సై శ్రావణ్‌కుమార్, ఆర్ఎస్ఎస్ కార్యవహ బుర్ర సదయ్య చేతుల మీదుగా సీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ ఇన్‌చార్జ్ వేల్పుల రాజ్‌కుమార్, నాయకుల అభిజ్ఞ, అవినాశ్, అచ్యుత్, కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

భూపాలపల్లిరూరల్: జిల్లాలో బీజేపీ మండలాల అధ్యక్షులను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి కడగంచి రమేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడిగా గీసనంపత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఊరటి మహేందర్, గణపురం మండల అధ్యక్షుడిగా ఊర నవీన్‌రావు, కౌన్సిల్ సభ్యుడిగా మిట్ట కుమారస్వామి, రేగొండ అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడిగా పెండ్యాల రాజు, శాయంపేట అధ్యక్షుడిగా నరహరి శెట్టి రామకృష్ణ, కౌన్సిల్ సభ్యుడిగా కానుగుల నాగరాజు, మొగుళ్లపల్లి అధ్యక్షుడిగా మోరే వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యుడిగా పెండ్లి మల్లారెడ్డిలను నియమించినట్లు తెలిపారు.

మహాముత్తారం అధ్యక్షుడిగా పూర్ణచందర్



మహాముత్తారం మండల అధ్యక్షుడిగా మేడిపల్లి పూర్ణచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా పిలుమరి సంపత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల అధికారి భూమయ్యకు, సీనియర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాటారం అధ్యక్షుడిగా రంజిత్ కుమార్..



కాటారం: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె రంజిత్ కుమార్ నియమితులయ్యారు. రంజిత్ గతంలో విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకుడిగా జిల్లా రాష్ట్ర స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు రంజిత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

యూజీసీ మార్గదర్శకాలు వెనక్కి తీసుకోవాలి

భూపాలపల్లి రూరల్: యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ యూజీసీ–2025 మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోశ్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో నూతన విద్య విధానం తీసుకువచ్చి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం చేయడమే కాకుండా, కొత్తగా యూనివర్సిటీలలో మరో కుట్రకు కేంద్ర ప్రభుత్వానికి తెరలేపిందన్నారు.

ఎల్ఓసీ అందజేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన బొంపల్లి సరోజన అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్‌రావు మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో మంత్రి స్పందించి రూ.2.50లక్షల ఎల్ఓసీని మంజూరు చేయగా నాయకులు అందజేశారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

ములుగు రూరల్: రైతులు సాగు చేసుకునే వరి విత్తనాలను తప్పని సరిగా శుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని సర్వాపూర్, కన్నాయిగూడెం, మల్లంపల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ వరిలో వెదజల్లె పద్ధతి, మొక్కజొన్న పంట లో జీరో టిల్లెజ్, జంట వరుస పద్ధతులను అనుసరించి పంటలను సాగు చేసుకోవాలని అన్నారు. అలాగే జీవనియంత్రన, శిలీంధ్ర నాశినులు అయినటువంటి ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్, యువరాణి, జ్యోతి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపీవీపై అవగాహన

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల, వెంకటాపురం(కె), నూగూరు, తిప్పాపుర, ఎదిర, ఆలుబాక, చిరుతపల్లి గ్రామాల్లో గురువారం వైద్యాధికారి స్నేహ ఆధ్వర్యంలో హెచ్ఎమ్‌వీపీ వైరస్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పలు గ్రామాల్లో వైద్య పరీక్షలను నిర్వహించి రోగులకు మందులను పంపిణీ చేశారు. జ్వరాలపై సర్వే నిర్వహించి పలువురి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్య క్రమంలో జ్యోతి, మనోహర్, సత్యనారాయణ, రామ కృష్ణ ఉన్నారు.

రోడ్డుభద్రతా నియమాలు పాటించాలి

మంగపేట: ప్రతి ఒక్కరూ రోడ్డుభద్రతా నియమాలు నియమించాలని ప్రొబేషనరి ఎస్సైలు మహేష్, శ్రీకాంత్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

విద్యార్థులకు గోల్డ్ మెడల్స్


విద్యార్థులతో ఉపాధ్యాయులు

కాటారం: సీఎం కప్‌లో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. గత నెలలో జిల్లాలో నిర్వహించిన కోకో, కబడ్డీ, వాలీబాల్ హ్యాండ్ బాల్ క్రీడలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచి వాలీబాల్, హ్యాండ్ బాల్ క్రీడలలో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించి రూ.లక్ష గెలుపొందారు. దీంట్లో భాగంగా కాటారం ట్రైబల్ గురుకులం క్రీడాకారులు ఉండడం చాలా సంతోషకరమైన విషయమని ప్రిన్సిపాల్ లాలు, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. వీరి ఎంపికపై కళాశాల పీడీ మహేందర్, పీటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేశ్, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళి


టేకుమట్ల: ర్యాలీలో పాల్గొన్న నాయకులు

టేకుమట్ల: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపూర్ నుంచి మండల కేంద్రం వరకు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా డప్పు కళాకారుల యాత్ర కొనసాగించారు. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పుల రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బరిగెల బాబు, జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేనుకుంట్ల శంకర్, ఇల్లందుల శంకర్,రాం రాంచదర్, బిక్షపతి, మచ్చ శ్రీకాంత్, అంబాల సారయ్య పాల్గొన్నారు.

మహారథయాత్రను విజయవంతం చేయాలి

మండల కేంద్రంలో ఈనెల 9న నిర్వహించే కళాకారుల మహారథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా నాయకులు రాంచందర్ అన్నారు. గురువారం మండలంలోని ఎంపేడు గ్రామంలో డప్పు కళాకారులు, మాదిగ ఉప కులాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం తరలిరావాలి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు–లక్ష డప్పుల కార్యక్రమానికి సభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి కోరారు. మండల డప్పుల యాత్రను మండల అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డి శంకర్ మాదిగ, జిల్లా, మండల నాయకులు నేరెళ్ళ ఒదేలు మాదిగ, జేరిపోతుల ఓదేలు మాదిగ, కట్కూరి మొగిలి మాదిగ, కళాకారులు జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్, బరిగల బాబు, జన్నె యుగేందర్, పుల్ల ప్రతాప్, అనిల్ కుమార్, దాసారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించే మాదిగల జాతరను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తాడిచర్ల మాదిగ వాడల్లో మాదిగ కళాకారుల దండోరా రథయాత్ర ఆటపాటలతో సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దినేశ్, మాదిగ యువసేన మండల అధ్యక్షుడు బండ రఘు, మాదిగ యువసేన మండల ప్రధాన కార్యదర్శి ఇందాక వరున్, పులిగంటి నర్సయ్య, ఇందారపు ప్రభాకర్, సందీప్, సమయ్య, మార్కు, చరణ్, అరుణ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


కాళేశ్వరం: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని ఎంఆర్‌సీ వద్ద డీటీఎఫ్ క్యాలండర్, డైరీలను మండలశాఖ అధ్యక్షుడు మడక మధు అధ్యక్షతన స్టేట్‌ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, వామన్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, ఖురేషి, ప్రభాకర్ రెడ్డితో పాటుగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, జిల్లా బాధ్యులు దేవేంద్ర, వీరేశం ,సమ్మయ్య, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.


భూపాలపల్లి రూరల్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న పద్మశాలి ఉద్యోగుల సంఘం నాయకులు

పద్మశాలి ఉద్యోగుల సంఘం..

భూపాలపల్లి రూరల్: మంజూర్‌నగర్‌లోని ఇల్లందుక్లబ్‌లో పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిట్ల రాజా రవితేజ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, భూపాలపల్లి–ములుగు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కోడూరి నవీన్ కుమార్, మెడికల్ కాలేజ్ డా.బేతి కవిత, ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ పిట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శి బదిలీని ఆపాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్‌కుమార్ బదిలీని వెంటనే నిలుపుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కమలాపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పుకునే పెద్ది నర్సింహారావు, తూడి భగవాన్ రెడ్డి వారికి వర్క్‌లు ఇవ్వలేదనే అక్కసుతో గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి అరుణ్‌ను బదిలీ చేసేందుకు మంత్రి సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. వారిచ్చిన తప్పుడు సమాచారంతో హైకమాండ్ కార్యదర్శిని బదిలీ చేయడం బాధాకరమన్నారు. మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్ నిజనిజాలు తెలుసుకోవాలని కార్యదర్శిని బదిలీ చేయడాన్ని నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా పున్నారావు, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, ఐరెడ్డి సాబిరెడ్డి, సిద్ధాబత్తుల జగదీశ్, నిమ్మల రాంబాబు, వేమ రవి, చింతా సురేష్, గోపాలరావు, శ్యామ్‌లాల్, ఎండీ మహ్మద్, చంద్రావతి, పర్వీన్, శైలజారెడ్డి, భవాని, మేర్తి, అశోక్, అబ్బాస్‌రాజు, చలపతి, రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్: తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రిస్టియన్ (మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్) ద్వారా రాష్ట్రంలోని పేద క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ట్రైలరింగ్ కోర్సులు, ఉచిత గృహ కుట్టు యంత్రాలను అందజేయడం జరుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి శైలజ గురువారం ప్రకటనటలో పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 20 వతేదివరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. క్రిష్టియన్ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు, నిరుపేదలు, వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఇతర వివరాలకు జిల్లా కేంద్రంలోని మైనార్టీల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

- పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్


మాట్లాడుతున్న కోఆర్డినేటర్ ప్రభాకర్


ఏటూరునాగారం: దశబ్దాలుగా గిరిజనులు సాగు చేసుకొంటున్న భూములకు రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలని పెసా కోఆర్డినేటర్ డా.కొమురం ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని అల్లంవారి ఘనపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎలిశెట్టిపల్లి గ్రామంలో గ్రామ కుల ఆచార సాంప్రదాయ పెద్ద చేరుకుల గోపి అధ్యక్షతన పెసా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. 73, 74వ రాజ్యాంగ సవరణ 1996 పెసా చట్టం ద్వారా అప్పగించిన 29శాఖలకు చెందిన విధులు, కార్యకలాపాల అమలు నిర్వహణ గ్రామ సభలకే ఉందన్నారు. సభలో 12రకాల ఎజెండా అంశాలను ప్రతిపాదించి, చర్చించి తీర్మానించారు. భూటారం నుంచి ఎలశెట్టిపల్లి వరకు రోడ్డు నిర్మాణం, రెవెన్యూ, అటవీ భూములకు సీఎం గిరి వికాస పథకం వర్తింపజేయాలన్నారు. గ్రామంలో పాఠశాల భవన నిర్మాణం చేయాలన్నారు. ఎలశెట్టిపల్లి పాత గూడెంలో అంగన్వాడీ టీచర్‌ను నియమించాలని, కొత్త గుంపులో అంగన్వాడీ కేంద్రం, టీచర్‌ను నియమించాలన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని, గొట్టికుంట చెరువు కాల్వ, పూడికతీత పనులు, జంపన్న వాగుపై వంతెన నిర్మించాలన్నారు. అలాగే పలు తీర్మానాలు చేశారు. సీడీపీఓ ప్రేమలత, ఎఫ్‌బీఓ అహ్మద్‌పాషా, వీఆర్ఏ పంచాయతీ కార్యదర్శి వినోద్, పెసా ఉపాధ్యక్షుడు చెరుకుల విజయకుమార్, కార్యదర్శి నవనీతరావు, మొబిలైజర్ నర్సింహులు, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టు చైర్మన్ నాగరాజు

మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పింగళి నాగరాజు రూ.25 వేల ఖర్చుతో ఏర్పాటు చేశారు. కాగా, గురువారం హెచ్ఎం బాలాజీ, నాగరాజు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ నిర్వాహణకు అవసరమైన పుస్తకాలు, 30 కుర్చీలు, మూడు రాక్స్(బీరువాలు) అందచేసిన నాగారజుకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఎర్రం సుమతి, హెచ్ఎం బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తిప్పనపల్లి రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో గురువారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, మఠం వెంకటేశ్, పూజారి కిషోర్, యూత్ మండల అధ్యక్షుడు నరెడ్ల అశోక్, గడ్డం నరేందర్, మావురి గారి వెంకటయ్య, కాటంరెడ్డి, కొలిపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు


పొలంలోకి దూసుకెళ్లిన కోళ్ల వ్యాన్

రేగొండ: కొత్తపల్లిగోరి మండల శివారులోని రహదారిపై బుధవారం రాత్రి రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంలో మిర్చి ఏరడానికి వెళ్తున్న కూలీల వాహనాన్ని ములుగు నుంచి రేగొండ వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ కొత్తపల్లిగ్రామ శివారులో అదుపు తప్పి ఢీ కొట్టింది. దీంతో కోళ్ల వ్యాను రోడ్డు పక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. వ్యాను డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 ద్వారా పరకాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సైని వివరణ కోరగా ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.